01ATP15F_01ATP15F.qxd 15-10-2025 PM 11:05 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 16 అక్టోబర్ 2025 పేజీలు : 04

ఎసిబికి చిక్కిన ఆడిటింగ్ విభాగం అవినీతి చేప

- పెన్షనర్ నుంచి రూ.8వేలు తీసుకుంటూ పట్టబడ్డ సీనియర్ ఆడిటర్ లక్ష్మీనారాయణ

ఎసిబి దాడుల్లో పట్టు బడ్డ సీనియర్ ఆడిటర్ లక్ష్మీనారాయణ, అటెండర్ నూర్

అనంతపురం సిటీ, అక్టోబర్ 15 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఆడిటింగ్ విభాగంలో సీనియర్ ఆడిటర్ లక్ష్మీనారాయణ, అటెండర్ నూర్‌లు బుధవారం ఏసిబి అధికారులకు పట్టు బడ్డారు. ఏసిబి డిఎస్పీ సోమన్న తెలిపిన వివరాల మేరకు.. నగరంలోని రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రీనివాసులు మే 31న రిటైర్డ్ అయ్యారన్నారు. తన పెన్షన్ ఫైల్ జడ్పి ప్రాంగణంలోని ఆడిటింగ్ విభాగానికి చేరగా ఫైల్ క్లియర్ చేసేందుకు సీనియర్ ఆడిటర్ లక్ష్మీనారాయణ రూ.10వేలు డిమాండ్ చేశ్శారన్నారు. తన ఆరోగ్య పరిస్థితిని వివరించినా లక్ష్మీనారాయణ డబ్బు ఇస్తేనే పని జరుగుతుందంటూ డిమాండ్ చేసి చివరకు రూ.8వేలు చెల్లించాలన్నారు. దీంతో బాధితుడు శ్రీనివాసులు లంచం ఇచ్చేందుకు ఇష్టపడక, తమను సంప్రదించారన్నారు.

బాధితుడు శ్రీనివాసులు

మధ్యవర్తుల సమక్షంలో బుధవారం సాయంత్రం బాధితుడు శ్రీనివాసులు లక్ష్మీనారాయణకు డబ్బు ఇచ్చేందుకు వెళ్లగా అటెండర్ నూర్‌కు ఇవ్వాలని సూచించారన్నారు. అటెండర్ నూర్ తీసుకుని సీనియర్ ఆడిటర్ లక్ష్మీనారాయణకు అందజేస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా ఇద్దరిని పట్టుకున్నామన్నారు. నిందితులను విచారణ అనంతరం ఏసిబి కోర్టుకు హాజరు పరుస్తామని ఆయన పేర్కొన్నారు. దాడుల్లో ఏసిబి ఎస్ఐలు హమిద్‌ఖాన్, జయమ్మలతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

లక్షల కోట్ల ఆదాయమే లక్ష్యంగా చంద్రబాబు పిపిపి విధానం

- పిపిపి విధానంతో పేదలకు వైద్యం, విద్యార్థులకు విద్య భారం - కోటి సంతకాలతో ప్రభుత్వ కళ్లు తెరిపిస్తాం - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

సంతకం చేస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

అనంతపురం సిటీ, అక్టోబర్ 15 ప్రభాతవార్త

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో తన బంధువులకు, తన అనునాయులకు, తన పార్టీ వారికి హస్తగతం చేసి లక్షల కోట్ల ఆదాయమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు కుట్ర చేస్తున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమాన్ని చేపట్టారు. అందులో భాగంగా నగరంలోని ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన ప్రత్యేక శిభిరంలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ మహ్మద్ వసీం ఇతర నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పేదలకు వైద్యంతోపాటు వైద్య విద్యను అందించాలన్న సంకల్పంతో సీఎంగా ఉన్న సమయంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రూ.8వేల కోట్లతో 17 మెడికల్ కళాశాల నిర్మాణం చేపట్టామన్నారు. కోవిడ్ తర్వాత 7 కళాశాలల నిర్మాణం పూర్తి చేసి 5 మెడికల్ కళాశాలలో వైఎస్ జగన్ హయాంలో అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా నిర్మాణాలు పూర్తి అయినా రెండు కళాశాలలు అందుబాటులోకి తీసుకురాలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. పిపిపి విధానం వల్ల ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలతోపాటు పేదలకు వైద్య విద్య దూరం అవుతుందన్నారు. దీంతోపాటు కళాశాలలు ప్రైవేట్ పరం చేస్తే ప్రజలకు వైద్యం కూడా దూరం అయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వ వైఖరి సీఎం చంద్రబాబునాయుడు తీరుకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రజా మద్దతుతో కోటి సంతకాలు చేపట్టి, పిపిపి విధానం పట్ల ప్రభుత్వ నేతల కళ్లు తెరిపిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున యువత, విద్యార్థులు ప్రజా సంఘాలు, ప్రజలు శిభిరం వద్దకు వచ్చి సంతకాలు చేసి సంఘీభావాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

భూమి వేలం వేస్తానని భయపెట్టి...

9 లక్షలు కట్టించుకుని మింగేశాడు..!!

గగ్గోలు పెట్టుకుంటున్న బాధితులు

- చిలమత్తూరు మండలం కోడూరు సహకార సొసైటీలో గోల్ మాల్
- సహకార బ్యాంకులో 9 లక్షల రూపాయలు సొంత అవసరాలకు వాడుకున్న ఉద్యోగి.!!
- నాలుగు నెలలుగా బ్యాంకుకు కట్టకుండా రైతుకు ఇబ్బంది పెడుతున్న సొసైటీ సీఈవో నరేంద్ర కుమార్
- గోరంట్ల ఏ డి సి సి బ్యాంకు వద్ద బాధితుల ఆందోళన

గోరంట్ల అక్టోబర్ 15 ప్రభాతవార్త

రైతు సహకార సొసైటీలో మీరు తీసుకున్న మూడు లక్షల అప్పుకు ఆరు లక్షలు వడ్డీ కలిపి తొమ్మిది లక్షల అయిందని వెంటనే కట్టకపోతే మీ భూమి బహిరంగంగా వేలం వేస్తామని సొసైటీ వాళ్ళు నోటీసులు ఇస్తే భయపడి అర్థ ఎకరా ఆస్తి నమ్మి అప్పు చెల్లిస్తే చెల్లించిన ఆ డబ్బును బ్యాంకులో జమ మాకు మోసం చేశాడంటూ చిలమత్తూరు మండలంలోని కంశెట్టిపల్లి గ్రామానికి చెందిన బాధిత రైతు కుటుంబీకులు గోరంట్ల పట్టణంలోని ఏ డి సి సి బ్యాంకు వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. వారు తెలిపిన వివరాల మేరకు ఎలా ఉన్నాయి. కోడూరు సహకార బ్యాంకులో పనిచేసే ఉద్యోగి రైతు వద్ద తొమ్మిది లక్షల రూపాయలు కట్టించుకొని.. రసీదు ఇచ్చి డబ్బును బ్యాంకుకు చెల్లించకుండా..ఆ డబ్బును తన స్వప్ర యోజనాలకు వాడుకొని,గత నాలుగు నెలలుగా రైతును ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటన గోరంట్ల సహకార బ్యాంక్ పరిధిలోని కోడూరు సొసైటీ బ్యాంకులో వెలుగు చూసింది. గోరంట్ల కేంద్ర సహకార బ్యాంక్ పరిధిలో ఉన్న కోడూరు సొసైటీలో 2017 సంవత్సరంలో చిలమత్తూరు మండలం కనిశెట్టిపల్లికి గ్రామానికి చెందిన వెంకటప్ప కుమారుడు గోవిందరెడ్డి అనే రైతు తన భూమిని మార్టిగేజ్ చేసి సొసైటీ బ్యాంకులో 3 లక్షల రూపాయలు రుణం తీసుకున్నారు. సొసైటీ బ్యాంకు సిబ్బంది గత నాలుగు నెలల ముందు గోవింద్ రెడ్డి ఇంటికి వెళ్లి మీరు తనకా పెట్టి తీసుకున్న మూడు లక్షల రూపాయలు అసలు మరియు అసలుకు సంబంధించిన వడ్డీ ఆరు లక్షల రూపాయలు మొత్తం సొమ్ము 9 లక్షల రూపాయలు అయిందని, వెంటనే అసలు మరియు వడ్డీ మొత్తం 9 లక్షల రూపాయలు చెల్లించాలని లేనిపక్షంలో భూమిని వేలం వేస్తామని మాకు డిమాండ్ నోటీసులు పంపారని,ఈ విషయం తెలుసుకున్న రైతు అదే మూడు ఎకరాల పొలంలో ఉన్న 50 సెంట్లు భూమిని వేరే వారికి అమ్మి వారు ఇచ్చిన డబ్బులు తొమ్మిది లక్షల రూపాయలు బ్యాంకు సిబ్బంది అయినా సీఈవో నరేంద్ర కుమార్ కు 9 లక్షల రూపాయలు చెల్లించారు. సీఈవో నరేంద్ర కుమార్ బ్యాంకు సంతకాలతో ఉన్న స్లిప్పును రైతుకు అందించారు. రైతు గోవిందరెడ్డి తన పొలాన్ని వేరే వారికి రిజిస్ట్రేషన్ చేయడానికి వెళ్లగా అక్కడ నాలుగు నెలల తరువాత కూడా ఇంకా సొసైటీ బ్యాంకులో మీ భూమి తనకా ఉంది అని చెప్పడంతో రైతు కంగుతిన్నాడు. సీఈవో నరేంద్ర కుమార్ ను అడిగితే అదిగో చేస్తాను... ఇదిగో చేస్తాను అంటూ తప్పించుకు తిరుగుతున్నాడు. డబ్బు కాజేసిన ఉద్యోగపై చర్యలు తీసుకోండి... సిపిఎం నాయకులు. అందువలన సిపిఎం నాయకులను పిలుచుకొని గోరంట్ల సొసైటీ బ్యాంకుకు వచ్చి మేనేజర్ ను వివరణ అడిగారు. బ్యాంకు వారు మీ అప్ప మొత్తం ఇంకా బ్యాంకుకు చెల్లించలేదని చెల్లించిన వెంటనే ఆన్లైన్ నుంచి తొలగిస్తామని రైతుకు సమాచారం ఇచ్చారు. రైతు నేను నాలుగు నెలల క్రితమే మొత్తం అమౌంట్ చెల్లించాలని సీఈవో నరేంద్ర కుమార్ తమతో మోసం చేశాడని ఇలా మోసం చేసిన అతన్ని ఉద్యోగం నుంచి తొలగించాలని నాకు న్యాయం చేయాలని రైతు కోరారు. బ్యాంకు మేనేజర్‌ను వివరణ కోరగా నేను ఈరోజు ఇంకా చార్జ్ తీసుకున్నా నని జరిగిన మాట వాస్తవమేనని సమాధానం ఇచ్చారు అదేవిధంగా పూర్తి వివరాలు తెలుసుకొని శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అయన తెలిపారు.

దీపావళి పండుగ సజావుగా జరుపుకోవాలి

జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 15 ప్రభాతవార్త

భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా నిలిచిన ప్రముఖ పండుగ దీపావళి అని ప్రజలు పండుగను సజావుగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ సూచించారు. ఈనెల 20న దీపావళి పండుగ రానున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పండుగ సందర్భంగా టపాకాయల విక్రయదారులు పాటించవలసిన జాగ్రత్తలు మరియు జిల్లా యంత్రాంగం చేపట్టవలసిన పటిష్ట చర్యల గురించి జిల్లా కలెక్టర్ పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి డిఆర్ఓ మలాల తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జూన్ కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ జగదీష్, డివిజన్ స్థాయి అధికారులు, తాసిల్దార్ లో, మున్సిపల్ కమిషనర్లు, అగ్నిమాపక విపత్తు శాఖ అధికారులు, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ,వాణిజ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా సంబంధిత శాఖ అధికారులు తరచూ విక్రయ కేంద్రాలను తనిఖీలు చేసి ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు విక్రయాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా పండుగ జరుపుకోవాలని టపాసులు పేల్చే సమయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా పిల్లలను టపాసులు పేల్చే విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. మరి ముఖ్యంగా పోలీసు, అగ్నిమాపక ,విద్యుత్ శాఖ, రెవెన్యూ డివిజనల్ అధికారులు సమన్వయంతో ప్రజలు పండుగను విజయవంతంగా జరుపుకునే విధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అర్హతలేని వైద్యంపై అధికారుల కొరడా..!

- 'వార్త' కథనానికి స్పందించిన జిల్లా వైద్యాధికారులు
- క్లినిక్, మెడికల్ దుకాణాన్ని సీజ్ చేసిన జిల్లా ఆరోగ్య వైద్యాధికారి
- వైద్యాధికారుల రాకతో ఆర్ఎంపీ క్లినిక్‌లకు తాళాలు

శంకరయ్యను మందలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో ఈబీ దేవి

వైద్యాధికారిని సంజాయిషీ అడుగుతున్న డీఎంఅండ్‌హెచ్‌వో

శంకరయ్య ప్రథమ చికిత్సకేంద్రంలో పోలీసుల సమక్షంలో వైద్యాధికారుల తనిఖీలు

యాడికి(తాడిపత్రి), అక్టోబరు 15, ప్రభాతవార్త

సరైన పరిజ్ఞానం లేకుండా రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అర్హత లేని వైద్యంపై ఎట్టకేలకు జిల్లా వైద్యాధికారులు బుధవారం కొరడా ఝుళి పించారు. 'రోగుల ఒళ్లు గుళ్ల..తనిఖీలు డొల్ల' అనే శీర్షికన 'వార్త' దిన పత్రికలో బుధవారం ప్రత్యేక కథనం వెలువడటంతో జిల్లా వైద్యాధికారులు స్పందించారు.

బుధవారం సాయంత్రం జిల్లా ఆరోగ్య వైద్యాధికారి భ్రమరాంభికాదేవి తన సిబ్బందితో కలసి యాడికిలోని శంకరయ్య ప్రథమ చికిత్స కేంద్రాన్ని, దానికి అనుబంధంగా నిర్వహిస్తున్న మెడికల్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రథమ చికిత్స చేయడానికి అర్హతున్నట్లు ధృవీకరణ పత్రం కూడా లేకుండా ఎలా వైద్యం చేస్తున్నావని, రోగుల శరీరాన్ని దుష్పరిణామాలకు గురిచేసే ఇలాంటి మందులు ఇచ్చి రోగుల ప్రాణాలను ప్రమాదంలో నెట్టే హక్కు నీకు ఎవరిచ్చారని, బతుకు తెరువుకు ఎన్నో మార్గాలున్నాయని, కూలి పనిచేసుకొని కూడా బతకవచ్చని, ఇలాంటి అర్హతలేని వైద్యం అందించి ప్రజల ప్రాణాలతో ఆడుకోవద్దని డీఎంఅండ్‌హెచ్‌వో శంకరయ్యను హెచ్చరించారు. ఇక్కడ చాలా మంది ఆర్ఎంపీ వైద్యులు కూడా ఇలాగే చేస్తున్నారని శంకరయ్య బదులివ్వగా ఎవరినీ వదిలి పెట్టమని, మాకున్న అధికారాన్ని ఉపయోగించి అర్హతలేని వైద్యాన్ని కట్టడి చేస్తామని, అప్పటికీ కొనసాగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేసే అధికారం కూడా మాకుందని ఆమె అన్నారు. ఇంతటితో నీ వైద్యం ఆపకపోతే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఆమె అతన్ని హెచ్చరించారు. నీ వద్ద ఉన్న మందులతో పాటు మెడికల్ దుకాణంలోనున్న మందులను కూడా స్థానిక పీహెచ్‌సీకి స్వాధీనం చేయమని ఆమె ఆదేశిస్తూ శంకరయ్యకు షోకాజ్ నోటీసు కూడా జారీ చేశారు. సీఐ ఈరన్న, ఏఎస్ఐ వెంకటేష్, ఇతర పోలీసు సిబ్బంది ఎదుటే సీజ్ చేస్తున్నట్లు డీఎంఅండ్‌హెచ్‌వో ప్రకటించారు. ఇంత జరుగుతున్నా మీరేమి చేస్తున్నారంటూ యాడికి పీహెచ్‌సీ వైద్యాధికారి పరమేష్‌పై ఆమె ఒకింత అసహనం వ్యక్తం చేశారు. పలుసార్లు స్థానిక వైద్యాధికారులు హెచ్చరించినా కూడా శంకరయ్య అలాగే అర్హతలేని వైద్యం చేస్తుండటంతో వైద్యాధికారి పరమేష్‌కు డీఎంఅండ్‌హెచ్‌వో మెమో జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం గుత్తి-యాడికి ప్రధాన రహదారిలో నిర్వహిస్తున్న కేఆర్ ఆసుపత్రిని కూడా ఆమె తనిఖీ చేశారు. డీఎంఅండ్‌హెచ్‌వో యాడికిలో తనిఖీలు నిర్వహిస్తున్న విషయం తెలియడంతో యాడికి, రాయలచెరువుల్లోని ఆర్ఎంపీ క్లినిక్‌లన్నీ మూతపడటం చర్చనీయాంశంగా మారింది. ఈ తనిఖీల్లో వైద్యాధికారులు డెమో నాగరాజు, హెల్త్ ఎడ్యుకేటర్ గంగాధర్, వైద్యాధికారి పరమేష్, సూపర్ వైజర్ రాంప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించిన జర్మన్ బృందం

ప్రకృతి వ్యవసాయంపై జర్మన్ బృందానికి వివరిస్తున్న సి టి అండ్ ఐఓ లక్ష్మీనాయక్

వేరుశనగ దిగుబడిని పరిశీలిస్తున్న జర్మన్ అంబాసిడర్ డాక్టర్ ఫిలిప్ అకర్మన్

శ్రీ సత్యసాయి జిల్లా , అక్టోబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి

పుట్టపర్తి మండలం రూరల్ పరిధిలోని పెడబలి గ్రామంలో ప్రకృతి వ్యవసాయాన్ని బుధవారం జర్మన్ బృందం పరిశీలించింది. రాష్ట్ర వ్యవసాయ స్పెషల్ సిఎస్ బి రాజశేఖర్, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో జర్మన్ అంబాసిడర్ డాక్టర్ ఫిలిప్ అకర్మన్ బృందం, ఇతర అధికారులు పెడబలి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానాలు పరిశీలన చేసే క్రమంలో భాగంగా మొదటగా రైతు ఆంజనేయులు నాయక్ పొలంలో ప్రకృతి వ్యవసాయ ఇన్పుట్స్ బీజామృతం, ఘనా జీవామృతం, ద్రవ జీవామృతం, విత్తన గుళికల తయారీ విధానాలను సిటీ అండ్ ఐఓ వి.లక్ష్మీనాయక్ చేయిస్తూ వివరించారు. తరువాత ఆంజనేయులు నాయక్ వ్యవసాయ క్షేత్రంలో కంది పంట పూత దశలో ఉండటం,నేల స్వభావాన్ని గమనించిన జర్మన్ అంబాసిడర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అలాగే విజయ బాయ్ వేరుశెనగ మోడల్ ను, సుధాకర్ రెడ్డి వరి మోడల్ ను సందర్శించి రైతుల అనుభవాలను తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న హనుమంత్ నాయక్ బి ఆర్ సి సెంటర్ ను సందర్శించడం జరిగింది.మహిళ సంఘాల సభ్యులతో, గ్రామసంఘం సభ్యులతో ప్రకృతి వ్యవసాయ విధానాలు అమలు అవుతున్న విధానాలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జర్మన్ అంబాసిడర్ డాక్టర్ ఫిలిప్ అకర్మన్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానాలను ఇంత గొప్పగా చేస్తున్న మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రతి కుటుంబం ప్రకృతి వ్యవసాయ విధానాలు అమలు చేస్తూ నేల ఆరోగ్యాన్ని, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యవసాయ స్పెషల్ సిఎస్ బి రాజశేఖర్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు కూడా ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటిస్తూ మంచి ఫలితాలను పొందాలని సూచించారు. కలెక్టర్ శ్రీ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ మన శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రకృతి వ్యవసాయ విధానాలను మరింత విస్తృతంగా ముందుకు తీసుకు వెళ్ళాలని వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖలు ఉమ్మడిగా ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతుల ద్వారా ముందుకు తీసుకు వెళ్ళాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ వినూత్న విధానాలను రైతుల ద్వారా అమలు చేయిస్తున్న సి టి అండ్ ఐ ఓ లక్ష్మీనాయక్ ను ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పై అధికారులతో పాటు రైతు సాధికార సంస్థ స్టేట్ టీం మురళిధర్, వరప్రసాద్ వారి బృందం,ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారి డి ఏ ఓ రాము నాయక్, డి హెచ్ ఓ చంద్రశేఖర్, తదితర అధికారులు, డి పి ఎం యు టీం నరేంద్ర కుమార్, నవీన్ , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఐద్వా రాష్ట్ర కార్యదర్శిగా సావిత్రి ఏకగ్రీవ ఎన్నిక

మహిళా సమస్యలపై అలుపెరుగని పోరాటం

సావిత్రి

అనంతపురం, అక్టోబర్ 15, (ప్రభాతవార్త బ్యూరో)

మహిళా సమస్యలపై సమస్యల పోరాటాల నిర్వహించిన మహిళా నాయకురాలు సావిత్రి ఐద్వా రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతపురానికి చెందిన సావిత్రి రాష్ట్ర కార్యదర్శి పదవికి ఎంపిక కావడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతపురం ఎంకేఎం ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగి నఐద్వా 16వ రాష్ట్ర మహాసభలు సంద్నర్భగా 57 మంది తో నూతన రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది.కరువు జిల్లా అనంతపురం నుండి నూతన రాష్ట్రకార్యదర్శి గా సావిత్రి ఎన్నికైన శుభ సందర్భంగా మహిళా నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఉద్యమ అభినందనలు తెలియజేశారు.

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మధ్యాంధ్ర ప్రదేశ్‌గా రాష్ట్రాన్ని మార్చిన కూటమి నేతలు

అంతా నేను చూసుకుంటా..!!

శ్రీవారికి లక్షపుష్పార్చన

హిందూపురం టౌన్ అక్టోబర్ 15 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ పేట వెంకటరమణ స్వామి ఆలయంలో స్వామివారికి బుధవారం లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి మొదట అర్చకులు వివిధ అభిషేకాలు నిర్వహించి అనంతరం లక్ష పుష్పాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు ఈ సందర్భంగా స్వామివారిని భక్తుల పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ భగీరథ నవీన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పచ్చదనం

పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా అచ్చంపల్లిలో మొక్కలు నాటిన తహశీల్దార్ బాలకిషన్

కంబదూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త

మొక్కలు నాటుతున్న తహశీల్దార్ బాలకిషన్

మొక్కల పెంపకంతో పచ్చదనం సాధ్యమవుతుందని తహశీల్దార్ బాలకిషన్ అన్నారు. కంబదూరు మండల పరిధి లోని అచ్చంపల్లి గ్రామంలో పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా సర్పంచ్ కోకా ముత్యాలమ్మ ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ బాలకిషన్ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకం పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలునాటి పర్యావరణాన్ని రక్షించాలి పిలుపునిచ్చారు. విద్యార్థులతో మాట్లాడిన తహశీల్దార్ ప్రతి ఒక్కరూ బడికి వెళ్లి చదువుకోవాలని సూచించారు. సర్పంచ్‌కుమారుడుకోకా రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సురేంద్రబాబు సూచనలమేరకు చెన్నంపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని అచంపల్లి బస్టాండ్ నుంచి, చిల్డ్రన్స్ పార్క్ వరకు 100 మొక్కలు నాటామని తెలియజేశారు. పంచాయతీలో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వెల్లడించారు. అనంతరం తహశీల్దార్ బాలకిషన్‌ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీఎంపీపీ నరసింహులు, మాజీ సర్పంచ్ రాజశేఖర్, రిటైర్డ్ టీచర్ ఆంజనేయులు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ అనూష, స్థానిక నాయకులు లక్ష్మయ్య, రమేష్ యాదవ్, బాబ్జన్, సతీష్ నరసింహులు, పెద్దరికం నవీన్ ,వికాస్ యాదవ్, పాఠశాల కమిటీ చైర్మన్ పెద్దన్న తదితర టిడిపీ నాయకులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ త్యాగాలు నేటి యువతకు ఆదర్శం

హిందూపురం టౌన్ అక్టోబర్ 15 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న కరస్పాండెంట్ సురేష్

భగత్ సింగ్ త్యాగాలు నేటి యువతకు ఆదర్శమని ఎన్నైట్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సురేష్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 118 వ జయంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం ఎక్సైజ్ సీఐ లక్ష్మీదుర్గయ్య, ఎన్నైట్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ సురేష్, తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ లక్ష్మీదుర్గయ్య మాట్లాడుతూ భగత్ సింగ్ త్యాగాలు, దేశభక్తి ప్రతి ఒక్కడికి ప్రేరణ అని అన్నారు. దేశ అభివృద్ధిలో విద్యార్థులు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి మాట్లాడుతూ భగత్ సింగ్ చూపిన మార్గం మన దేశానికి శాశ్వత ప్రేరణ అని యువత ఆయన ఆలోచనలతో ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చంద్రశేఖర్, తేజ, గౌరీ శంకర్, కిరణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పదవి విరమణ పొందిన సబార్డినేటర్ ఇస్మాయిల్‌కు ఘన సన్మానం

కంబదూరు, అక్టోబర్15 , ప్రభాతవార్త

పదవి విరమణ పొందిన సబార్డినేటర్‌ను సన్మానిస్తున్న అధికారులు

కంబదూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సబార్డినేటర్ ఇస్మాయిల్ పదవీ విరమణ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో 32 సంవత్సరాల పాటు సబార్డినేటర్ గా సేవలందించి ఆయన పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సూర్యనారాయణ ఆధ్వర్యంలో మండల పరిషత్ అధికారులు పదవి విరమణ పొందిన సబార్డినేటర్ ఇస్మాయిల్ దంపతులకు ఘనంగా సన్మానం నిర్వహించి బహుమతులు అందజేశారు. పలువురు అధికారులు మాట్లాడుతూ సబార్డినేటర్ గా ఇస్మాయిల్ అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీదేవమ్మ భీమేష్, ఈవో ఆర్ డి లీలావతి బాయ్ , అడ్మినిస్ట్రేషన్ అధికారి తిప్పయ్య, రిటైర్డ్ ఈవో ఆర్డీ గూడన్న, రాష్ట్ర ట్రెజరీ ఉద్యోగుల సంఘం కౌన్సిల్ సభ్యులు చల్లా కిషోర్ చౌదరి, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిలమత్తూరు పంచాయితీలో ఎమ్మెల్యే పిఏ వీరయ్య విస్తృత పర్యటన

-డ్రైనేజీ, తాగునీటి సమస్య, సిసి రోడ్లు ఏర్పాటుకు చర్యలు

చిలమత్తూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త

నిరుపయోగంగా మారిన మార్కెట్ యార్డు భవనాన్ని పరిశీలిస్తున్న వీరయ్య

చిలమత్తూరు మేజర్ పంచాయితీ వ్యాప్తంగా గల గ్రామాల్లో పురం ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య బుధవారం పర్యటించారు. స్థానిక పార్టీ నాయకులు, అధికారులతో చిలమత్తూరు గ్రామంలోని ప్రతివార్డులో స్వయంగా డ్రైనేజీవ్యవస్థతోపాటు నూతన సిసి రోడ్ల ఏర్పాటు, తాగునీటి సమస్యపై ఆరా తీశారు. అక్కడి నుండి సంజీవరాయనిపల్లి, కొత్తచామలపల్లి, పాతచామలపల్లి, లాలేపల్లి, చిన్నాన్నపల్లి, మరవకొత్తపల్లి, చేనేపల్లి మీదుగా రాత్రి వరకు తిరిగి సమస్యల పరిష్కారం, నూతనంగా డ్రైనేజీ, సీసీ రోడ్ల ఏర్పాటు గూరించి వివరాలు నమోదు చేసుకొన్నారు. చిలమత్తూరు బిసి కాలనీలో నెలలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యపై మహిళలు ఆయనను చుట్టుముట్టి సమస్యలను వివరించారు. కొళాయిల్లో బురద, దుర్వాసనతో నీరు వస్తోందని, పిల్లలు జ్వరాలు, వాంతులతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పలుమార్లు వచ్చి చూసి వెళ్లిపోయారని, కానీ సమస్యకు పరిష్కారం లేదని మహిళలు వాపోయారు. వీరయ్య సమస్యను పరిశీలించి, తాగునీటి పైపులైన్ లీకులు వెంటనే సరిచేసి, సురక్షిత నీరు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి మండలకన్వీనర్ శ్రీనివాసులు, నాయకులు లక్ష్మినారాయణయాదవ్, గౌరీశంకర్, నారాయణస్వామి, నందీశప్ప, అశ్వర్తప్ప, మల్లికార్జున, పరిటాల వెంకటేశ్, కలీం, ఎంపిడిఒ వెంకటరమణ, కార్యదర్శి సావిత్రి, విద్యుత్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కే జి బీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఆర్‌డిఓ

బ్రహ్మ సముద్రం అక్టోబర్ 15 ప్రభాతవార్త

కేజీబీవీ లో విచారణ చేస్తున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం మండల కేంద్రంలో నీ కేజీబీవి పాఠశాలను కళ్యాణ దుర్గం రెవిన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు గత 11 వ తేదీ కేజీ బీవీ పాఠశాల యందు విద్య నభ్యసించు చున్న చందన అను విద్యార్థి నీ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసి ఈరోజు పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహిన్చి విద్యార్థిని మృతికి గల కారణాలను పాఠశాల ఎస్ఓ సిబ్బందిని విద్యార్థులను అడిగి విచారణ నిర్వహించారు. ఆనంతరం పాఠశాల తరగతి గదులు.మరియు కిచెన్ రూమ్ తదితర విషయాలను పరిశీలించి యస్ ఓ కు సూచిస్తూ సక్రమంగా విధులు నిర్వహించాలని ఇంకొక సారి ఇలా జరుగకుండా చూ డా లని ఆదేశించారు .తదనంతరం తహసీల్దార్ కార్యాలయం ను దర్శించి రికార్డులు తనిఖీ నిర్వహించారు ఈ కార్య క్రమంలో ఆర్‌డిఓ వసంతరావు.తహసీల్దార్ సుమతి.ఎస్ ఓ మహాలక్ష్మి.ఆర్ఐ నాగిరెడ్డి.వి. అర్ ఓ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటకలో వలస కూలి వడ్డే గురుస్వామి మృతి

బ్రహ్మసముద్రం అక్టోబర్ 15 ప్రభాతవార్త

మృతి చెందిన గురుస్వామి

మండలంలోని పడమటి కోడి పల్లి గ్రామానికి చెందిన వడ్డే గురుస్వామి (35) చెలికేర తాలూకా చిత్ర నాయకనపల్లి క్రాస్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతి పడమటి కోడి పల్లి గ్రామానికి చెందిన వడ్డే గురుస్వామి కూలి పనుల నిమిత్తం కర్ణాటక కు వెళ్లి కూలీ పనులు ముగించుకొని తిరిగి గ్రామానికి బయలుదేరి వస్తుండగా ప్రమాదవశాత్తు లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు మృతి చెందిన గురు స్వామి భార్య శిల్ప కొడుకు చిన్న కూతురు అర్చన ఉన్నారు.

పెరుగు పాలెం పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యే సురేంద్రబాబు సహకారం మరువలేనిది

శెట్టూరు (కళ్యాణదుర్గం రూరల్) అక్టోబర్ 15 ప్రభాతవార్త

సర్వాంగ సుందరంగా ముస్తాబైన పాఠశాల

స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సొంత నిధులతో పెరుగుపాళ్యం పాఠశాల అభివృద్ధికి ఎంతో సహకారం అందించారని ఆయన చేసిన కృషిని ఎప్పటికీ మరిచిపోలేమని గ్రామస్తులు ఉపాధ్యాయులు తదితరులు పేర్కొన్నారు. నియోజకవర్గం పరిధిలోని సెట్టూరు మండలం పెరుగు పాళ్యం గ్రామం లో ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు లేవని శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు దృష్టికి ఓ ఉపాధ్యాయుడు తీసుకెళ్లగా స్పందించి ఆయన తన సొంత నిధులతో మౌలిక వసతులు ఏర్పాటుకు పనులు ప్రారంభించి నేడు పూర్తి చేశారన్నారు.మౌలిక వసతులు పాఠశాల పెయింటింగ్, ప్రధాన ద్వారము, విధ్యార్థినీ, విద్యార్థులకు టాయిలెట్స్, తాగునీరు, విద్యార్థులు కూర్చోవడానికి సౌకర్యవంతంగా డెస్కులు పాఠశాల గదులలో టైల్స్ వంటి వాటిని తెప్పించి పూర్తి చేశారనీ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడిగిన వెంటనే శాసనసభ్యులు మా పాఠశాలకు మౌలిక వసతులు కల్పించి విద్యార్థినీ విద్యార్థులకు వసతులు కల్పించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓబులేష్ మరియు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరుస్తున్నామన్నారు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తున్న ఆయనను ప్రతి ఒక్కరు కొనియాడారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తిమ్మరాజు నాయకులు ఓబుళపతి సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

చేతులు శుభ్రంగా కడుక్కోండి ఆరోగ్యంగా ఉండండి

కనేకల్లు అక్టోబర్ 15 ప్రభాతవార్త

పిల్లలకు అవగాహన కల్పిస్తున్న అంగన్వాడి వర్కర్లు

ఎంపీపీ మాసోత్సవాల నందర్భంగా కనేకల్ ప్రాజెక్టు పరిధిలో కనేకల్ మండలం కనేకల్ 8వ అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ ఆధ్వర్యంలో గర్భిణీ బాలింత తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత మరియు పిల్లల పోషకాహారం, అలాగే గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు సిడిపిఓ నాగమణి తెలిపారు . ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ చేతులు శుభ్రంగా కడుక్కోవడం ఆరోగ్య రక్షణకు అత్యంత ప్రాధాన్యమైన అలవాటు. ముఖ్యంగా ఆహారం తినే ముందు, మరుగుదొడ్లకు వెళ్లిన తర్వాత, పిల్లలను తాకే ముందు సబ్బుతో చేతులు కడుక్కోవడం ద్వారా చాలా రకాల అంటురోగాలను నివారించవచ్చు" అన్నారు. అలాగే గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ సిబ్బంది ఈ అలవాటును రోజువారీ జీవితంలో పాటించాలని సూచించారు. అంగన్వాడీ టీచర్లు చిన్నారులకు చేతులు కడుక్కోవడం ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ సూపర్వైజర్ ఈశ్వరమ్మ అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, , గ్రామ ప్రజలు ,ఆరోగ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న సంక్షేమ శాఖ అధికారి నాగరాజు

కళ్యాణదుర్గం పట్టణం లోని సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలుర వసతి గృహంలో సంక్షేమ శాఖ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం భారతరత్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఒక గురువుగా విద్యార్థులకు జ్ఞానాన్ని అందించాలని సంకల్పంతో అబ్దుల్ కలాం పనిచేస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

వీర్ బ్యాక్ కంపెనీ బెలుగుప్ప ప్రభుత్వ పాఠశాలకు డిస్కులు వితరణ

బెలుగుప్ప, అక్టోబర్ 15 ప్రభాతవార్త

మాట్లాడుతున్న గుత్తి డిప్యూటీ డిఇఓ మల్లారెడ్డి

వీర్ బ్యాక్ అనిమల్ హెల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు కార్పొరేట్ సామాజిక అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బెలుగుప్పకు బుధవారం 50 డేస్కులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా గుత్తి డిప్యూటీ డిఇఓ మల్లారెడ్డి, హరికృష్ణ ఎంఈఓ 2, వీర్ బ్యాక్ అనిమల్ హెల్త్ ఇండియా నుండి బంకడ ఓం ప్రకాష్, రీజినల్ బిజినెస్ మేనేజర్ రవికుమార్, ఏరియా బిజినెస్ మేనేజర్ తిరుపాల్ రెడ్డి బిజినెస్ ఆఫీసర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ రమేష్, వెండర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుత్తి డిప్యూటీ డీఈవో మల్లారెడ్డి మాట్లాడుతూ.. మన ఇంటిలో మన పిల్లలకు పది రూపాయలు ఇవ్వాలంటే ఆలోచించే ఈ రోజుల్లో రెండు లక్షల 50 వేల రూపాయల విలువ గల 50 డెస్క్‌లు అది బెలుగుప్ప పాఠశాలకు ఇవ్వడం సంతోషకరమన్నారు. డాక్టర్ రమేష్, ఈ వీర్ కంపెనీ వారితో సంప్రదించి ఈ పాఠశాలను సూచించడం సంతోషకరమని, విద్యార్థులు ఈ డేస్కులను పాడు చేయకుండా తమ వంతు బాధ్యతగా మీ తరువాతి విద్యార్థులకు కూడా ఇవి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. వీర్‌బ్యాక్ రీజినల్‌జనరల్‌మేనేజర్ ఓంప్రకాష్ మాట్లాడుతూ.. మా కంపెనీ కర్ణాటకలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో ఎన్నో కార్యక్రమాలు చేశామని అనంతపురం జిల్లాలో డాక్టర్ రమేష్ వారి సూచన మేరకు ఈ బెలుగుప్ప పాఠశాలలను ఎంచుకోవడం జరిగిందని ఈ సేవా కార్యక్రమం చేయడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, డిప్యూటీ డిఈవో మల్లారెడ్డి, వెండర్ శ్రీనివాస్ రెడ్డి, చాలా సహాయ, సహకారాలు అందించారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థుల సౌకర్యార్థం మా కంపెనీ సౌకర్యాలు కల్పించడంలో ముందుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రుద్రన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన

బెలుగుప్ప, అక్టోబర్ 15 ప్రభాతవార్త

అరటి పంటను పరిశీలిస్తున్న ఉద్యాన పంటల శాస్త్ర వేత్తలు

బెళుగుప్ప ఎంపీడీఓ కార్యాలయంలో అరటి ఫ్రూట్ కేర్ ఆక్టివిటీ, ఉద్యాన పంటలలో సీజనల్ వారీగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ చీడపీడల నివారణలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త యుగంధర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉద్యాన పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, చీడపీడల నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. అనంతరం కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి, కృష్ణ తేజ ఉద్యాన శాఖ 2025 -26 ఆర్థిక సంవత్సరం సంబంధించి పథకాలైన ఎమ్ఐ డిహెచ్‌లో కొత్త తోటల విస్తరణ కింద నేరేడు, మామిడి, అరటి, బొప్పాయి, ఫార్మపాండ్స్, ప్యాకేహౌస్ (ఎస్సీ, ఎస్టీ రైతులకు మాత్రమే), ఆర్ కే వైలో శాశ్వత పందిర్లు (డ్రాక్స,కాకర,బీర), ట్రెల్లీస్/స్టేకింగ,ప్లాస్టిక్ క్రేట్స్ టమాటో(100) మామిడి (250) ఒక హెక్టారుకి బాక్సులు కొని బిల్ ఇచ్చినట్లుయితే వారికీ 4050 రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. పైన తెలిపిన పథకాలకు ఈ-పంట నమోదు తప్పనిసరి అన్నారు. ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ రైతులకులకు మొదటి ప్రాధాన్యత వుంటుందని చెప్పడం జరిగింది. అరటిలో "ఫ్రూట్ కేర్ ఆక్టివిటీ" గురించి కూడా రైతులకు వివరించారు. అనంతరం క్షేత్రస్థాయిలో ఉద్యాన పంటలను పరిశీలించారు. అలాగే రైతులకు ఉన్న సందేహాలను కూడా అడిగి తెలుసుకున్నారు. కనుక పైన తెలిపిన ఉద్యాన పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి కృష్ణ తేజ, రైతు సేవ కేంద్రం సిబ్బంది, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ వారు, ఫ్రూట్ కేర్ కంపెనీ వారు, బెళుగుప్ప మండల గ్రామ రైతులు పాల్గొన్నారు.

వేరుశనగ రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి-సిపిఐ

గుమ్మఘట్ట అక్టోబర్ 15 ప్రభాతవార్త

ఏపి రైతు సంఘం నాయకులు

గుమ్మఘట్ట మండలం 75 వీరాపురం, పూలకుంట, వెంకటాంపల్లి, కలుగోడు, రంగచేడు తదితర గ్రామలలో బుధవారం రైతు సంఘం నాయకులు వేరుశనగ పంట పరిశీలన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేరుశనగ వర్షభావ భూములను చదును చేసే సేద్యానికి 10,000వేలు వేరుశనగ విత్తనలు క్వింటా 10,000వేలు 20.20.0.13 ఎరువులు గాని ఇతర ఎరువులు ఏది తీసుకున్న 1500 రూపాయల పైనే క్రిమిసంహారక మందులు విషయానికొస్తే వేయి నుంచి 2000వేలు 3000వేలు చొప్పున ఒక హెక్టార్కు 50 నుంచి 60 వేల రూపాయల వరకు ఖర్చు వస్తున్నది వేరుశనగ పంటలు నిలువున భూముల్లో నే ఎండిపోయిన పరిస్థితి ఉంది కానీ రైతులు అప్పులు చేసి పెట్టిన పెట్టబడును రాక తీవ్ర మనోవేదనతో ఆత్మహత్యలు కూడా చేసుకునే పరిస్థితులు నేల్కొంటున్నాయి. తక్షణమే కరువు బృందం ఎంత మేరకు వేరుశనగ పంటలు దెబ్బతున్నాయో వాటిని అంచనా వేసి పూర్తిస్థాయిలో రైతులకు న్యాయం చేసే దిశగా అడుగులు వేయాలని సిపిఐ ఏపీ రైతు సంఘం డిమాండ్ చేస్తున్నది.1 హెక్టార్కు 60వేలుచొప్పున నష్టపరిహారం చెల్లించే దిశగా కూటమి ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఎప్పుడు లేని విధంగా వేరుశనగ పంటలు రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా రైతులు పూర్తిగా నష్టపోయిన పరిస్థితి ఉంది. దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి రైతులకు న్యాయం చేసే దిశగా ముందుకు వెళ్లాలన్ని కోరుతున్నాము. లేనిపక్షంలో సిపిఐ ఏపి రైతుసంఘంగా దశలవారీగా రైతులు సమస్యల పట్ల ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులకు హెచ్చరిక చేస్తున్నామని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు నర్సింలు ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కొట్రేష్ ఏఐవైఎఫ్ తాలూక అధ్యక్షులు కుమార్ సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు రవి సిపిఐ నాయకులు తేజ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

మంగళసూత్రాన్ని అందించిన చిత్రశేఖర్

గుడిబండ అక్టోబర్ 15 ప్రభాతవార్త

మంగళసూత్రాన్ని అందిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని దేవరహట్టి గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు చిత్రశేఖర్ గుడ్డదహళ్ళి గ్రామానికి చెందిన మాజీ వైస్ సర్పంచ్ పాండు రంగప్ప కుమారుని వివాహానికి 35 వేల రూపాయలు విలువ చేసే మంగళ సూత్రాన్ని బహుమతిగా అందించారు.ఈ సందర్భంగా పాండురంగప్ప కుటుంబ సభ్యులు దేవరహట్టి చిత్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

'ఏపీ ఎక్సైజ్ సురక్ష' మొబైల్ యాప్ ద్వారానే మద్యం విక్రయాలు జరుగాలి

-కొనగోలుదారులు యాప్‌ను వినియోగించుకొని మద్యం ఒరిజినలా, నకిలీనా ధృవీకరించుకోవాలి

-స్టేషన్, మద్యం దుకాణాల తనిఖీలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ పి.నాగమద్దయ్య

ఉరవకొండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త

మద్యం దుకాణంలో ఏపీ ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్ ద్వారా మద్యం విక్రయాలను పరిశీలిస్తున్న దృశ్యం

మద్యం దుకాణాల్లో వ్యాపారులు పూర్తిగా 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' మోబైల్ యాప్ ద్వారానే మద్యం విక్రయాలు జరుగాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ పి.నాగమద్దయ్య అన్నారు. బుధవారం ఆయన డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ బి.రామమోహనరెడ్డి, అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) ఎం.శ్రీరామ్‌తో కలిసి ఉరవకొండ పట్టణంలోని పలు మద్యం దుకాణాలను తనిఖీ చేసి మద్యం విక్రయాలు జరుగుతున్న తీరును పరిశీలించి మద్యం వ్యాపారులుకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్

ఎక్సైజ్ స్టేషన్ తనిఖీలో సిబ్బందికు సూచనలు ఇస్తున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ పి.నాగమద్దయ్య

డిప్యూటీ కమీషనర్ పి.నాగమద్దయ్య మద్యం వినియోగదారులు కూడా తాము మద్యం కొనగోలుకు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను వినియోగించాలని తద్వారా తాము కొనగోలు చేసిన మద్యం బాటిల్ నిజమైనదా లేక నకిలీనా అని సులభంగా ధృవీకరించుకోవచ్చని పలువురు మద్యం కొనగోలుదారులకు అవగాహన కల్పించారు. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉందని యాప్‌లోని కన్స్యూమర్ ఫీచర్ ద్వారా వినియోగదారులు తాము కొన్న మద్యం బాటాళ్లపైన ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్‌చేసి స్వయంగా మద్యం బాటిల్ ప్రమాణాలను నిర్ధారించుకోవచ్చని వివరించారు. అంతకు ముందు ప్రొహిబిషల్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసి ఎక్సైజ్ నేరాలపై సమీక్ష నిర్వహించి తగిన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషల్ అండ్ ఎక్సైజ్ ఉరవకొండ ఇన్‌స్పెక్టర్ ఆర్.రవిచంద్ర, ఎస్ఐలు వీరస్వామి, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడిన వారికే పదవులు

-వైకాపా నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక

రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న దీపిక

లేపాక్షి, అక్టోబర్ 15 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కష్టపడిన వారికే పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లను కేటాయించడం జరుగుతుందని ఆ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొండూరు గ్రామంలో వైకాపా కన్వీనర్ నిస్సార్‌అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానిక

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ !

కోటి సంతకాలను సేకరిస్తున్న వైసిపి నేతలు

రాప్తాడు, అక్టోబర్ 15 ప్రభాతవార్త

రాప్తాడు మండలం పరిధిలోనే పాలచెర్ల, భోగినేపల్లి, యం.బండమీదపల్లి గ్రామాలలో జరిగిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో రాప్తాడు మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే ప్రయత్నాలకు వ్యతి రేకంగా ప్రజల్లో అవగాహన పెంచడం, ప్రజా సంఘీభావాన్ని చాటడం అనే ముఖ్య ఉద్దేశంతో నిర్వహిం చబడింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రసంగిస్తూ.. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విద్యను సామాన్య ప్రజల చేతిలో నుంచి దూరం చేసే ప్రమాదకర చర్యగా అభివర్ణిస్తూ, దీన్ని ప్రతీ ఒక్కరూ వ్యతిరేకించాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు. విద్యా రంగం లాభాపేక్ష లేకుండా ముందుకు సాగాలి. ప్రభుత్వం నిర్వహించే మెడికల్ కాలేజీలు సామాన్యుల ఆశ్రయంగా మారాయి. వాటిని ప్రైవేట్ చేతుల్లోకి అప్పగించడం ప్రజా ప్రయోజనాలను దెబ్బతీసే నిర్ణయం అని ఆయన స్పష్టం చేశారు. ప్రజలందరూ ఈ పోరాటంలో భాగస్వాములై, సంతకాలు చేసి తమ వ్యతిరేకతను వ్యక్తం చేయాలని ఆయన కోరారు.

హత్యహత్యకు ప్రేరేపించిన హర్యానా పోలీసు అధికారుల తీరు దారుణం.

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త

ఐ.పి.ఎస్.అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య దారుణమని ఏ.పి.యస్సి.యస్టి.ఈ.డబ్ల్యూ.ఏ అధ్యక్షుడు కటిక జయరాం అన్నారు. హర్యానా ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ బలవన్మరణానికి ప్రేరేపించిన డి.జి.పి ఇతర అధికారులే కారణమని అలాంటి అధికారులను కఠినంగా శిక్షించాలని అన్నారు. వ్యవస్థలో యస్సి,యస్‌టిల పరిస్థితి దేశవ్యాప్తంగా దారుణంగా ఉందనడానికి ఇదో మచ్చుతునకన్నారు. ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం శవాన్ని చూడటానికి కూడ భార్య, పిల్లల్ని అనుమతించక పోవడం దారుణమని అన్నారు. రాష్ట్రాలను పాలించే కొన్ని బలమైన సామాజిక వర్గాలు గుర్తించి వారినే ప్రోత్సహిస్తూ అణగారిన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని ఈ విషయాన్ని ప్రతిఒక్క యస్సి, యస్.టి వర్గాలు గుర్తించి తగిన విధంగా తమవారికి వెన్నంటి ఉండకపోతే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ బాబు, రాజరమేష్, సునీల్ కుమార్, గంగాధర, ఓబులరాజు, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వరి, మొక్కజొన్న తదితర పంటలను జిల్లా వ్యవసాయ అధికారిని ఉమా మహేశ్వరమ్మ

కామలాపురంలో వరి పంట ను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ

మార్తాడులో కంది పంటను పరిశీలిస్తున్న సహాయ వ్యవసాయ సంచాలకులు అల్తాఫ్ అలీ ఖాన్

గార్లదిన్నె అక్టోబర్ 15 ప్రభాతవార్త: ఈ పంట నమోదులో భాగంగా ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వరి, మొక్కజొన్న తదితర పంటలను జిల్లా వ్యవసాయ అధికారిని ఉమా మహేశ్వరమ్మ గార్లదిన్నె మండలంలోని కామలాపురం గ్రామంలో బుధవారం తనిఖీ చేపట్టారు.. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిని ఉమా మహేశ్వరమ్మ మాట్లాడుతూ ఈ పంట నమోదు ఆఖరి తేదీ అక్టోబర్ 25 లోపు పంట సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు.కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..నిర్దేశించిన గడువులో పంట నమోదు పూర్తి చేయాలని ఆర్ఎస్ కె సిబ్బందిని ఆదేశించారు.ఖరీఫ్ సీజన్ లో సాగు చేసిన వరి, మొక్కజొన్న తదితర పంటల నమోదు వేగవంతం చేయాలని పేర్కొ న్నారు. అలాగే పంట నమోదు చేయడంలో సర్వే నంబర్ , విస్తీర్ణం, నీటి వసతి తదితర వివరాలు రైతు సేవా కేంద్రం సిబ్బంది ఎలా చేస్తున్నారని ఆరా తీశారు.. అదేవిదంగా అనంతపురం సహాయ వ్యవసాయ సంచాలకులు అల్తాఫ్ అలీ ఖాన్ మర్తాడు గ్రామానికి వచ్చి, ఈ పంట నమోదు(క్రాప్ బుకింగ్) వేగవంతం చేయాలని రైతు సేవా కేంద్రం సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ ,రైతు సేవా కేంద్రం సిబ్బంది అనూష, మహేశ్వరి, శశిధర్ మరియు రైతులు పాల్గొన్నారు.

చేతులు కడుక్కుందాం..ఆరోగ్యంగా ఉందాం..!

విద్యార్థులకు చేతుల పరిశుభ్రతను వివరిస్తున్న సిబ్బంది

ఆత్మకూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిభా పాఠశాలలో అంతర్జాతీయ చేతుల శుభ్రం పరుచుకునే రోజును ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే ప్రాముఖ్యత గురించి ఆరోగ్య సిబ్బంది వివరించారు. ఎక్కువ వ్యాధులు మన చేతుల నుంచే వైరస్, బ్యాక్టీరియా ద్వారానే వ్యాప్తి చెందుతున్నాయి .ప్రపం చంలో పిల్లలు డయేరియా,నిమోనియా వంటి వ్యాధులతో చనిపోతున్నారని తెలిపారు.ప్రతి ఒక్కరూ టాయిలెట్‌కు వెళ్లొచ్చిన తర్వాత ఎటువంటి ఆహార పదార్థాలు తినే ముందు తప్పకుండా సబ్బుతో చేతులు శుభ్రంగా కడుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మినరసి ంహ,ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్ శివకుమార్, మేజర్ పంచాయితీ కార్యదర్శి సాదిక్ వలి,ఉపాధ్యాయ సిబ్బంది,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జిల్లా టిడిపి అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ పుట్టిన రోజు వేడుకలు

టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాగరాజు

అనంతపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా కేంద్ర ములో జిల్లా టిడిపి అధ్యక్షుడు, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో టీడీ పీ నాయకులు కమ్మూరు నాగ రాజు పుష్పగుచ్చాలు అందజేసి, కేక్‌ను ఏర్పాటు చేసి, వెంకట శివుడు చేత కట్ చేయించి ఆయన తినిపించి జన్మదిన శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు సైతం పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు కేక్ తినిపించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

2025 ఆర్థిక బిల్లులో పొందుపరిచిన పెన్షన్ నియమాల ధృవీకరణ తొలగించాలి

- ఎంపి అంబికా లక్ష్మినారాయణకు విన్నవించిన విశ్రాంత ఉద్యోగుల సంఘాల ఐక్య వేదిక ప్రతినిధుల బృందం

ఎంపి అంబికా లక్ష్మినారాయణకు విజ్ఞాపన పత్రాన్ని అందజేస్తున్న విశ్రాంత ఉద్యోగుల సంఘాల ఐక్య వేదిక ప్రతినిధుల బృందం

అనంతపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

2025 ఆర్థిక బిల్లులో పొందుపరిచిన పెన్షన్ నియమాల ధృవీకరణ తొలగించే విధంగా కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘాల ఐక్య వేదిక ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా వారు బుధవారం అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మినారాయణని మర్యాదపూ ర్వకంగా కలిసి వారి సమస్యను వివరించి, సమగ్ర అభ్యర్థన పత్రాన్ని సమర్పించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆల్ ఇండియా అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ ఎం.రాజశేఖర రెడ్డి, టెలికాం శాఖ ప్రతినిధులు కె.పద్మ నాభాచారి, ఎం.సుభాన్, ఓ.బాబయ్య, పి.బాలరంగయ్య, పోస్టల్ శాఖ ప్రతినిధులు ఆర్.సుధాకర్, శ్రీధర్ బాబు, కృష్ణ, ఇతర కేంద్ర శాఖల పెన్షనర్ల ప్రతినిధులు నాగేశ్వర రెడ్డి, శ్రీధర్, ఎస్ఐసి పెన్షనర్ల ప్రతినిధి సిద్ధేశ్వర, జాతీయ నమూనా సర్వే పెన్షనర్ల ప్రతినిధి నాగభూషణ, ఇన్‌కమ్ టాక్స్ శాఖ పెన్షనర్ల ప్రతినిధి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు. ఎంపి అంబిక లక్ష్మి నారాయణ ఈ ప్రతినిధి బృందం వినిపించిన సమస్యలను ఎంతో శ్రద్ధగా విని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి, పెన్షనర్ల ఫిర్యాదుల పరిష్కార మంత్రిత్వశాఖకు అభ్యర్థన పత్రాలను పంపిం చనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ సీజీఎచ్ఎస్ సదుపా యాలపై వివరాలు తెలుసుకుని, ప్రతినిధి బృందం అనం తపురంలో సీజీఎచ్ ఎస్ వెల్‌నెస్ సెంటర్ స్థాపన, జిల్లా ప్రధాన కార్యాలయంలో గుర్తింపు పొం దిన ఆసుపత్రులను ఎంపా నెల్ చేయడం కోసం సహాయం చేయవలసిం దిగా విజ్ఞప్తి చేసిం ది. దీనికి స్పందిస్తూ ఎంపీ గుంటకల్ రైల్వే ఆసుపత్రిలో సీజీఎచ్ఎస్ లబ్ధిదారులకు వైద్య సదుపాయం కల్పించేందుకు కూడా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రతినిధి బృందం ఎంపీ సానుభూతి, స్పందన, పెన్షనర్ల సంక్షేమం పట్ల చూపిన చిత్తశుద్ధికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.

ప్రఖ్యాత అరకు వ్యాలీ నుండి సర్టిఫైడ్ ఆర్గానిక్ కాఫీ అరకు ఇన్‌స్టంట్ కాఫీని విడుదల చేసిన ఆర్గానిక్ ఇండియా

ఆర్గానిక్ ఇండియా-2025 అరకు ఇన్‌స్టాంట్ కాఫీ 100 శాతం అరాబికా (ఇమేజ్)

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త

ప్రీమియం 100 శాతం అరాబికా కాఫీతో తయారు చేయబడిన సర్టిఫైడ్ ఆర్గానిక్ కాఫీ మిశ్రమం ఇది. అత్యంతసహజమైన అరకు వ్యాలీ భూముల నుండి తీసుకోబడిన ఈ ఉత్పత్తి నైతికంగా సాగు చేసిన సేంద్రీయ పదార్థాల వేడుక. పర్యావరణం, స్థానిక సమాజాల సాధికారత పట్ల బ్రాండ్ అచంచలమైన నిబద్ధతకు ఈ ఆవిష్కరణ ఒక నిదర్శనం అని టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, ప్యాకేజ్డ్ బేవరేజెస్, ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు పునీత్ దాస్ పేర్కొన్నారు. టాటా ఉత్పత్తి ఆర్గానిక్ ఇండియా, ఇటీవల అరకు ఇన్‌స్టంట్ అకాబికా కాఫీని విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ.. నిబద్ధతతో రూపొందించబడిన ఈ ఇన్‌స్టంట్ కాఫీ కేవలం పానీయం కంటే ఎక్కువ. ఇది ప్రతి కప్పులో కలిపిన స్వచ్ఛత, స్థిరత్వం, సంస్కృతి మిశ్రమం. ఆర్గానిక్ ఇండియా అరకు కాఫీ 100 శాతం ప్రీమియం అరబికా బీన్స్‌తో తయారు చేయబడిందన్నారు. ఇది రుచికరమైన ఫ్రూటీ, చాక్లెట్ నోట్‌తో గొప్ప, మృదువైన సువాసనను కలిగి ఉంటుందన్నారు. అరకు లోయలో ఎత్తైన ప్రాంతాలు అంటే సుమారు 3000 అడుగుల ఎత్తులో పెరిగిన ఈ ఉత్పత్తి దాని విభిన్న మూలం నుండి దాని ప్రత్యేక గుర్తింపును పొందిందని, ఈ ప్రాంతం సారవంతమైన నేల, చల్లని వాతావరణం, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు ప్రకృతి, కాఫీ రెండింటినీ ఆరాధించే వారికి దీనిని ఒక ప్రత్యే కమైన ఎంపికగా చేస్తాయన్నారు. టాటా ఉత్పత్తి ఆర్గానిక్ ఇండియా నిజంగా వినియోగదారులకు మాత్రమే కాకుండా పర్యావరణం, దానిలో భాగమైన సమాజాలకు కూడా ప్రయోజనం చేకూర్చే ఉత్పత్తులను అభివృద్ధి చేయడం నమ్ముతుందన్నారు. పర్యా వరణ పరిరక్షణ పట్ల బ్రాండ్ నిబ ద్ధతకు ఒక ఉదాహరణ. అరకు ఇన్‌స్టంట్ కాఫీ, ఈ ఉత్పత్తి కాఫీ ప్రియులకు అరకు లోయ రైతు ల పనితనంను వేడుక జరుపుకునే ప్రత్యేకమైన మిశ్రమాన్ని అందిస్తుంది అన్నారు.

పీ.వి.కె.కె. ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకురాలికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

అవార్డును చూపుతున్న ప్రొఫెసర్ డా.సి.వీణా

అనంతపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

పీ.వి.కె.కె. ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అనంతపురంలోని కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డా.సి.వీణా ప్రతిష్ఠాత్మకమైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ బెస్ట్ టీచర్ అవార్డు-2025ను అందుకున్నారు. ఈ అవార్డు సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సోలెట్ ఇంటర్నేషనల్ అవార్డ్స్ -2025 కార్యక్ర మంలో, విజయవాడలోని హోటల్ మినర్వా గ్రాండ్ వేదికగా సోమవారం (అక్టోబర్ 12, 2025)న జరిగిన ఘనమైన కార్యక్రమంలో అందజేశారు. ఈ అవార్డును మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ సీఈఓ ఎఐసిటిఈ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్ డా.వీణాకి అందజేశారు. ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలు, వినూత్న బోధన పద్ధతులు, విద్యార్థుల అభివృద్ధికి చేసిన అంకితభావం గుర్తింపుగా ఈ అవార్డు లభించినట్టు నిర్వాహకులు తెలిపారు. పీ.వి.కె.కె. ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ పల్లె కిషోర్ రెడ్డి ఈ సందర్భంగా డా. వీణా ని వ్యక్తిగతంగా అభినందించారు. ఆమె సాధన పట్ల గర్వం వ్యక్తం చేస్తూ ఈ అవార్డు కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచిందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.దీప్తి జోర్దాన, డీన్ డా.సంతోష్ కుమార్‌రెడ్డి, ఏవో డా. మనోహర్ రెడ్డిలు డా.వీణాను అభినందించారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త

జాయింట్ కలెక్టర్, పర్సన్ ఇంచార్జ్ జిల్లా గ్రంథాలయ సంస్థ శివ నారాయణ శర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ ఆధ్వర్యంలో బుధ వారం మాజీ రాష్ట్రపతి ఎ.పి.జె అబ్దుల్ కలాం 94వ జయంతి నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివా ళులర్పించారు. కార్యదర్శి మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రంలో ఒక ముస్లిం కుటుంబంలో 1931 అక్టోబర్ 15వ తేదీన జన్మించారు. అతని అసలు పేరు అవుల్ ఫకీర్ జైన్ లబ్దిన్ అబ్దుల్ కలామ్. గొప్ప శాస్త్రవేత్త, ఇంజనీర్, భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా, మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా భారతదేశానికి సేవలు అందించారన్నారు. ఎక్కడో తమిళనాడులో రామేశ్వరంలో డైలీ పేపర్లు వేసుకుంటూ జీవించే ఓ పిల్లోడు రోజురోజు కు ఎదుగుతూ దేశం గర్వించదగ్గ సైంటిస్ట్‌గా మారడం అనేది ఊహించుకుంటేనే ప్రేరణ కలిగి ంచే అంశం. రాకెట్ల తయారీలో తల మునకలై పెళ్లి చేసుకోవాలనే ఆలోచన కూడా మర్చిపోయిన గొప్ప శాస్త్రవేత్త అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రరీయన్ పి.కమ్మ న్న, అసిస్టెంట్ లైబ్రరీయన్ డి. గోవిందు, కార్యాలయ సిబ్బంది రామాంజినమ్మ, కిరణ్, జీవన, బాలచంద్ర నాగభూషణం, బాషా, శివమ్మ, పాఠకులు పాల్గొన్నారు.

సర్వేనెంబర్ 93లో గల మొత్తం భూమిమాదే... ఎవరు దౌర్జన్యంగా ప్రవేశించినా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం

- పేద ప్రజలు మోసపోకండి, ప్రజాసంఘాలవారు వారి మాటలు వినకండి

- భూమి యజమానులు వెంకటేశులు, నారాయణస్వామి, జయసింహా, వేణు

గుడిసెలు ఏర్పాటు చేసిన స్థలం

పెద్ద ఎత్తున గుడిసెలను ఏర్పాటు చేసిన ప్రజలు

కూడేరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త

మండలం పరిధిలోని బ్రాహ్మణపల్లి సర్వేనెంబర్ 93లో గత కొద్ది రోజులుగా ప్రజాసంఘాల పార్టీలు, పార్టీల నాయకులు పేద ప్రజలతో కలిసి, ఆ భూమిలో దౌర్జన్యంగా ప్రవేశించి గుడిసెలు వేయ డం మంచిది కాదని, పేద ప్రజలు ఎవరు నష్టపోకూడదని గుడిసెలు వేసుకున్న ప్రజలకు మనవి చేశారు. ఈ సందర్భ ముగా వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఇది ప్రభుత్వ భూమి కాదని తాతల నాటి ఆస్తిగా పూర్వపు పట్టాలు గల భూమి అని వారు అన్నారు. మా దగ్గర ఉన్న రెవెన్యూ రికార్డులను జిల్లా కలెక్టర్‌కు, ఆర్డిఓకు, కూడేరు మండల త హసీల్దార్‌కు రికార్డులన్నియు పట్టాతో సహా అందజేయడం జరిగిందని వారు తెలిపారు. అలాగే చెరువు భూములు అంటూ అనడం ఎంతవరకు సమంజసం అని, మా పెద్దలు సొంత భూములో వారు నిర్మించుకోవడం ఏంటని, ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని, దాదాపు 137 ఎకరాలు విస్తీర్ణం కల భూమి మా అన్నదమ్ముళ్లదేనని వారు అన్నారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు తెలియజే యునది ఏమనగా ఎవరు మోసపోవద్దని, ఎవరికీ డబ్బులు ఇవ్వకండి అని కోరుకుంటున్నామన్నారు. రెవెన్యూ చట్ట ప్రకారమే మేము ముందుకెళ్లడం జరిగిందని, ఇప్పుడు ప్రభుత్వ అధికారులకు సెలవులుగా రావడంతో వెంటనే చర్యలు తీసుకోవడం ఆలస్యమైనదని వారు అన్నారు. త్వరలో చట్ట ప్రకారం దౌర్జన్యంగా మా భూములు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకో వాలని రెవెన్యూ అధికారులను పోలీసు అధికారులను కోరడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. కావున పేద ప్రజలు ఎవరు దౌర్జన్యముగా 93 సర్వే నెంబర్లు లేక ప్రవేశించకుండా ఉండాలని వారు ప్రజలకు మనవి చేశారు.

గ్రామీణ ప్రాంత పిల్లలకు అనేక విద్యా పథకాలు ఎంపి,ఎమ్మెల్యే

మాట్లడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావనీశ్రీ,3 సమావేశానికి హాజరైయిన అదికారులు,టిడిపి నాయకులు,కార్యకర్తలు

బుక్కరాయసముద్రం అక్టోబర్ 15 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలలోని యువతి,యువకులకు చదువుకొనుటకు కూటమి ప్రభుత్వం అనేక విద్యా పథకాలను ప్రవేశ పెటిందని అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ,ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ అన్నారు. బుదవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని శిద్దరాంపురం రోడ్డు సమీపాన అంబేద్కర్ గిరిజన గురుకుల పాఠశాల,బుక్కరాయసముద్రం నుండి గూగూడు వరకు బీటి రోడ్డు కు భూమిపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం వారి సంక్షేమం కోసం విద్యాలయాలను నిర్వహించటం తోపాటు వారికి నాణ్యమైన విద్యను భోదించేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. విద్యతోపాటు నాణ్యమైన భోజనం కూడ అందించడం జరుగుతుం న్నారు. విద్యార్థులకు వసతులు సరిగ్గా లేక ఎంతోమంది చదువును మద్యలో ఆపేసి కూలిపనులకు పోవుచున్నారు.

అలాంటి పరిస్థతులు రాకుండ విద్యా ర్థులకు మంచి విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థానానికి ఎదిగేలా చర్యలు చేపడు తామన్నారు.అందులో భాగంగానే మండల కేంద్రంలో అంబేద్కర్ గిరిజన గురుకుల పాఠశాలకు 5 కోట్ల 38 లక్షల రూపాయలతో నూతన భవనాలు నిర్మిస్తామన్నారు. బుక్కరాయసముద్రం నుండి సిద్దరాంపురం,ఏడావుల పర్తి, బి.పవ్వూరు మీదుగా గూగూడ వరకు 2కోట్ల 50 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మిస్తామన్నారు.కూటమి ప్రభుత ్వం అదికారంలోకి వచ్చిన తరువాత శింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయడం జరుగుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎంపీపీ దాసరి సునీత,శి ంగనమల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బుక్కరాయ సముద్రం శైలజ,టిడిపి నాయకులు ఓబుల పతి, సర్పంచు పార్వతి,ఎంపి టీసీ కాల్వ వెంకటలక్ష్మి,మురళీకృష్ణ, ఎస్సీ ఈ రాజగోపాల్, తహశీల్దార్ శ్రీధర్ మూర్తి,ఎంపిడిఓ సాల్మన్,ట్రీఫ్,బుల్లే నారాయణస్వామి తోపాటు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలి - వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పేరూరు కురుబ నాగిరెడ్డి

అనంతపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

వెనుకబడిన రాయలసీమ జిల్లాలలో జిల్లాలలో హైకోర్టును ఏర్పాటు చేయాలని వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి న్యాయవాది పేరూరు కురుబ నాగిరెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటన పై విధంగా కోరారు. దేశంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాల్లో రాయలసీమ జిల్లాలకు ఎటువంటి ప్రాధాన్యత లేదని గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాష్ట్రంలోనే మూడు ప్రాంతాలకు సమన్యాయం చేసేలా మూడు రాజధానులు లాగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసే విధంగా కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. నేడు కర్నూలుకు విచ్చేయనున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీకి కర్నూల్‌లో హైకోర్టును పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి రాయలసీమ అభివృద్ధికి తోడ్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో కేవలం అమరావతి చుట్టూనే అభివృద్ధిని పరిమితం చేస్తున్నారని ఆయన తెలిపారు. అయితే రాయలసీమకు ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతుతో నడుస్తున్నందున ఇక్కడ హైకోర్టును ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాయలసీమ జిల్లాలో ఎటువంటి పరిశ్రమలు గాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు గాని ఏర్పాటు చేయకపోగా గతంలో వైఎస్ఆర్సిపి ప్రకటించిన హైకోర్టును కర్నూలులో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ కలిసి పనిచేస్తున్నటువంటిది కూటమి ప్రభుత్వానికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక చొరవ తీసుకుని హైకోర్టు ఏర్పాటుకు స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కర్నూల్‌లో హైకోర్టు స్థాపించక పోతే భవిష్యత్తులో న్యాయపరమైనటువంటి పోరాటాలకు సిద్ధం కావాల్సి వస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

పదోన్నతి పొందిన మస్తాన్‌కు ఘన సన్మానం

మస్తాన్‌ను సన్మానిస్తున్న డిడి, హాస్టల్ వార్డెను

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త

బీసీ హాస్టల్స్ వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షులు అశ్వర్థ, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమణి ఆధ్వర్యంలో వార్డెన్‌గా పనిచేస్తూ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఎ దోన్నతి పొందిన మస్తాన్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ శాఖ డిడికుష్బూ కొఠారి, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్లు సుభాషిని, రంగమ్మ, అనంతపురం అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాము నాయక్, రిటైర్డ్ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రాజకుల్లయప్ప, రిటైర్డ్ వార్డెన్ దయానందతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్ వార్డెన్లు, బీసీ వెల్ఫేర్ జిల్లా కార్యాలయం పర్యవేక్షకులు ఆంజనేయులు, సిబ్బంది, బీసీ స్టడీ సర్కిల్ సిబ్బంది కలిసి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు.

గ్రేడ్ I పదోన్నతులు కల్పించాలని డిడికి వినతి

డిడికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త

సాంఘి సంక్షేమ శాఖలో పనిచేస్తున్న వార్డెన్లు తమకు గ్రేడ్ 1 పదోన్నతులు కల్పించాలని కోరుతూ బుధవారం బీసీ స్టడీ సర్కిల్లో డిడి కుష్బూ కొఠారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డెన్లు మాట్లాడుతూ.. తాము పదోన్నతులకు అర్హులైనప్పటికీ, పలు కారణాల వలన గత కొన్నేళ్లుగా పదోన్నతులు ఆగిపోయాయన్నారు.

హైటెక్ సిటీతో హైదరాబాద్.. గూగూల్‌తో వైజాగ్

- సీఎం చంద్రబాబు దార్శనికతకు ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలి - గూగూల్ సంస్థ విశాఖకు రాకపై ఎమ్మెల్యే పరిటాల సునీత హర్షం - భావితరాల కోసం సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తపన.. ఎమ్మెల్యే సునీత

రాప్తాడు, అక్టోబర్ 15 ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చినట్టుగానే.. ఇప్పుడు వైజాగ్‌కు గూగూల్ సంస్థను తీసుకొచ్చారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపుకు, దార్శనికతకు ఇంత కన్నా నిదర్శనం మరొకటి ఉండదన్నారు. ప్రతిష్టాత్మక సాఫ్ట్‌వేర్ సంస్థ గూగుల్ విశాఖలో ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఒక్క గిగావాట్ సామర్థంతో గూగుల్ సంస్థ విశాఖలో ఎఐ హబ్‌ను ఏర్పాటు చేయడం వలన ఐదేళ్లలో 1లక్ష 33వేల కోట్ల పెట్టుబడులను ఆ సంస్థ పెట్టనుందన్నారు. దీని ద్వారా అమెరికా తరువాత ప్రపంచంలోనే ఆ సంస్థ నిర్మించే అతి పెద్ద ఎఐ హబ్‌గా విశాఖపట్నం యూనిట్ నిలుస్తుందన్నారు. 2 లక్షల మందికి ఉపాధి కల్పించే 1.33 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి లోకేష్ కృషి అభినందనీయమన్నారు. ప్రతి కుటుంబానికి కృత్రిమ మేధ ఫలాలను చేరువగా తీసుకురా వడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాంకేతిక తను అందిపుచ్చుకోవడంలో ముందుంన్నారు. భావితరాల కోసం వీరు చేస్తున్న కృషి ఎంతో ఉందన్నారు. రానున్న మూడున్నర సంవత్స రాల్లో రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వస్తాయని.. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

పరిటాల సునీత

సాంకేతిక ప్రస్థానంలో ఏపీకి ఇది గొప్ప మైలురాయిగా నిలుస్తుంది

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త

ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ డేటా సెంటర్ ఏపీలోని విశాఖలో ఏర్పాటు చేయడం ఎంతో చారిత్రాత్మక నిర్ణయమని దేశ సాంకేతిక ప్రస్థానంలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రధాని నరేంద్ర మోదీ కి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన పిల్లల భవిష్యత్తు కోసం ఎంతో ముందు చూపుతో అమెరికా తర్వాత ఒక భారీ స్థాయి ఐటీ కంపెనీ గూగుల్ డేటా సెంటర్ ను ప్రధాని నరేంద్ర మోడీ మార్గదర్శకత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఏపీ ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కృషితో ఏపీకి రావడం ఈ ప్రాంత ప్రజల కల నెరవేరిందని తెలిపారు. రాష్ట్ర ఐటీ విప్లవకర్తగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ముందు చూపుతో హైదరాబాదులో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తే నూతన ఆంధ్రప్రదేశ్లో కూడా ప్రత్యేక చొరవతో ఈ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడానికి ఏపీ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి అభిన ందనీ యం అన్నారు.విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన సంస్థ సీఈవో కు ఏపీ ప్రభుత్వం తరపున రాష్ట్ర ప్రజల తరఫున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఏపీకి గూగుల్ డేటా సెంటర్ రాకతో బెంగళూరు, హైదరాబాద్ తరహా లో ఏపీ ఐటీ రంగం అభివృద్ధి చెందడమే కాకుండా లక్షలాది మందికి ఐటీ ఉద్యోగాలు లభించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

సుమారు 15 బిలియన్ల భారీ పెట్టుబడి ఈ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి రావడం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. ప్రపం చస్థాయి సాఫ్ట్ వేర్ రంగం ఏపీ లో ఉండడంవల్ల వచ్చే ఉద్యోగ అవకాశాలకు ఏమాత్రం కొరత ఉండదని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కోసం సహాయ సహకారాలు అందించిన మన కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు,గూగుల్ క్లౌడ్ సీఈ వో థామస్ కొరియన్ ,సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం వైద్యం ,అక్టోబర్ 15 ప్రభాతవార్త

అనంతపురం ప్రధాన కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ వార్డులలో తిరుగుతూ అక్కడ ఉన్న రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో వారికి అందుతున్న వైద్యసేవల గురించి ఆరా తీశారు. తొలుత అవుట్ పేషంట్ ఇన్ పేషంట్ విభాగాలను తనిఖీ చేసి నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం క్యాజువాలిటీ వార్డులో వైద్య సేవలు, రోగులకు పడకల కేటాయింపు, ఇతరత్రా అంశాలపై సంబం ధిత వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆర్థో మరియు అత్యవసర వైద్య చికిత్సల విభాగం వార్డులలో రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తు తం జ్వరాల సీజన్ కాబట్టి వైద్యులు ఇతర సిబ్బంది ఆసుపత్రిలో అందు బాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచిం చారు. అలాగే ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను తప్పులు లేకుండా నమోదు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది అన్ని పని వేళల్లో విధులు నిర్వర్తించాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రధాన దేయమన్నారు. ఆస్పత్రి పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వర్తిం చాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యాలు అన్ని వసతులు కల్పించాలన్నారు. ప్రధానంగా త్రాగు నీటి వసతి, నిరంతర విద్యుత్ సౌకర్యం వాహనాల పార్కింగ్, రోగు లకు మందుల పంపిణీ , అవస రమైన వైద్య పరీక్షలు చికిత్సల విషయంలో ఆయా విభాగాల వైద్యులు ప్రత్యేక చొరవ తీసు కోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ప్రభుత్వ అసుపత్రి లో అందుతున్న సేవల గురించి ఆరా తీస్తున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ఏపీఐఐసీ పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 15 ప్రభాతవార్త

ప్రభుత్వ కార్యక్రమాలను ఆయాశాఖలద్వారాసమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్ట్నర్షిప్ డ్రైవ్ లో భాగంగా రూపొందించిన ప్రచార వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనతో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా జరగాలని సూచి ంచారు. పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వ పథకాలపై అవ గాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్త ంగా పరిశ్ర మల అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ మంచి వాతావర ణంతో పారిశ్రామిక వాడల ఏర్పాటు పెట్టుబ డిదారులకు ప్రభుత్వ నిబంధ నల మేరకు సహకారాలు అందించుట తదితర అంశాలలో ప్రత్యేక దృష్టిని సారిం చాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

మరి ముఖ్యంగా యువతకు ఉపాధి అవ కాశాలు కల్పించే క్రమంలో పరిశ్రమల అభివృద్ధి ఎంతో అవసరమని పేర్కొన్నారు. నేటి నుండి నవంబర్ 15 వరకు ఒక నెల రోజులపాటు జిల్లా వ్యా ప్తంగా ఏపీఐఐసీ ఇండస్ట్రి యల్ పార్ట్నర్ షిప్ డ్రైవ్ ను విజయ ంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమల స్థాపనకు సంబంధి ంచి మౌలిక సదుపా యాల ఆధునీ కరణ, స్థిరమైన అభివృద్ధి చర్యలు, పరిశ్ర మలు మరియు పెట్టుబడుల ప్రో త్సా హ కార్యక్రమాలు, శుభ్ర త పారిశుద్ధ్య చర్యలు, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గారితో పాటు ఏపీఐఐసీ అనంతపురం శాఖ కు సంబంధించి ఎస్.వి.ఎస్.ఎస్. నాగ కుమార్. జోనల్ మేనేజర్, ఏపీఐ ఐసీ. మల్లికార్జున మేనేజర్, జి. శివ మోహన్ కృష్ణ, జూనియర్ మేనేజర్. ఎం.వి. సాయి సాగర్, సీనియర్ ఐటి అసోసియేట్, సోమశేఖర్ జూనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ ప్రచార వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన కలెక్టర్

ధైర్యంగా ఉండండి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, అక్టోబర్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మంగళవారం టీడీపీ కార్యకర్త బెస్త క్రిష్ణమూర్తి గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న శిం గనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ బుధవారం బెస్త క్రిష్ణమూర్తి ఇంటికి వెళ్లి ఆయన భార్య, బిడ్డలను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని టిడిపి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనం తరం బుధవారం అనారోగ్యంతో శింగనమల గ్రామానికి చెందిన టిడిపి కార్య కర్త గార్లదిన్నె నారాయణస్వామి భార్య గార్లదిన్నె నాగరత్నమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందింది. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నారాయణస్వామి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా ఆమె చికిత్సకు అయిన వివరాలను అందిం చాలని, సీఎం రిలీఫ్ ఫండ్ కింద గార్లదిన్నె నారాయణస్వామి కుటుంబాన్ని ఆదుకుంటామని ఆమె వారికి భరోసా కల్పిం చారు. తెలు గుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చినా తాము అండగా ఉంటా మని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు, ఆయకట్టు ప్రెసిడెంట్ గార్లదిన్నె సత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు సి.వెంకటేషులు, మట్లగొంది అనిల్‌కుమార్, ఎంపిడిఓ భాస్క ర్, ఉల్లికంటిపల్లి చలమయ్య, చిన్న జలాల పురం సుధాకర్, ముంతా వెంక టేష్, ఎం.శంకర్‌నారాయణ, నగరూరు పెద్దన్న, కాయల రమణ యాదవ్, పంచాయితీ కార్యదర్శి తిప్పేస్వామి, కాయగూర్ల సత్యనారాయణ, బండి పరుశురామ్, కురాకుల రాముడు, వీరాంజినేయులు, బోయ నాగరాజు, బెస్త శంకర్, బెస్త పాపన్న, మహేష్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నాగరత్నమ్మ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

బెస్త కిష్ణమూర్తి ఇంటి వద్దకు పరామ ర్శకు వెళ్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

12 కోట్లు నిధులతో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి శ్రీకారం

ఆలయ నిర్మాణానికి సహకరిస్తా ఎమ్మెల్యే పరిటాల సునీత

ఆత్మకూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి నా వంతు సహకారం అందిస్తానని రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు.ఆలయ పునర్నిర్మాణానికి సంబందించి ఆలయ ఈఓ,డీఈ శ్రీనివాసులు,ఆలయ కమిటీ సభ్యులు,ఆలయ పూజారులు అనంతపురం లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా అధికారులు ఆలయ నిర్మాణానికి 12 కోట్లు రూపాయల నిధులు ఖర్చువుతుందని ఎమ్మెల్యేకు వివరించారు. తిరుమల, తిరుపతి దేవస్థానం నుంచి ఎంత నిధులు,కామన్ గుడ్ ఫండ్ నుంచి ఎంత మేర నిధులు తీసుకోవాలన్న అంశాల గురించి చర్చించమని తెలిపారు.ఆలయ తరుపున కొంత మొత్తం మ్యాచింగ్ గ్రాంట్ ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు సిబ్బంది ఎమ్మెల్యే పరిటాల సునీతకు వివరిం చారు.మిగిలిన నిధులకు సం బంధించి ఎలా చేయాలన్న దానిపై చర్చించమన్నారు. ఆలయ నిర్మాణ నిధుల కోసం త్వరలో టీటీడీ చైర్మెన్ బి,ఆర్,నాయు డు,రాష్ట్ర దేవా దాయశాఖ మంత్రి ఆనం రామనారాయ ణరెడ్డిని కలుద్దామని ఎమ్మెల్యే సునీత చెప్పారు. ఆలయ నిర్మాణం కోసం కావాల్సిన నిధులు తెప్పించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీయి చ్చారని అధికారులు,కమిటీ సభ్యులు తెలిపారు.

ఆలయ సిబ్బందితో చర్చిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

మండల అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

కనగానపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మండలంలో ప్రధానంగా త్రాగునీరు, పారిశుద్ధం, వైద్యం, వ్యవసాయం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గృహ నిర్మాణం, పౌరసరఫరాలు, రెవెన్యూ, ప్రాథమిక విద్య, విద్యుత్, డీఆర్డీఏ వెలుగు పథకం, స్త్రీ, శిశు సంక్షేమం, రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖలపై సమీక్ష జరిపారు. తాగునీరు, పారిశుద్ధం జల్ జీవన్ మిషన్ కింద పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడా నీటి సమస్య లేకుండా చేయాలన్నారు. కేఎన్ పాళ్యం, నెమలివరం ఎస్సీ కాలనీల్లో నీటి సమస్యను పరిష్కరిం చాలన్నారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ కింద డబ్బు అందని వారి వివరాలు తెలుసుకోవాలన్నారు. 433 మందికి ఇంకా మంజూరు చేయిం చాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచి ంచారు.ఈక్రాప్ బుకింగ్ కూడా పూర్తి స్థాయిలో జరగాలన్నారు.

గృహనిర్మాణశాఖ పై సమీక్ష నిర్వహించిన సమయంలో బిల్లుల ఆలస్యం గురించి చర్చించారు. ఒక ఇంటికి ఇంత డబ్బు వసూళ్లు చేస్తున్నట్టు కొందరు వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు మీద ఆరా తీశారు. అయితే ఎక్కడా డబ్బు తీసుకోలేదని అధికారులు తెలిపారు. లబ్ధిదారులను కూడా పూర్తిగా అవగాహన కల్పించాలని.. ఎక్కడా ఎవరికీ డబ్బు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. అదే సమయంలో బిల్లులు కూడా త్వరగా మంజూరు చేయాలన్నారు. ఎలకుంట్ల, మద్దలచెరువు తాండ పాఠశాలల్లో మౌలిక వసతు లకు నిధులు మంజూరు చేయాలని విద్యాశాఖ అధికారులు కో రగా.. ఇందుకు సంబంధించి న ప్రతిపాద నలు పంపాలని సూ చించారు. మండలంలో మొత్త ం 30విద్యుత్ ఫోల్లు అవస రమ ని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పీఎం సూర్య ఘర్ పై గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. గతంలో రుణాలు తీసుకున్న కొందరు మహిళలు చెల్లింపులు చేయడం లేదని చెప్పగా.. వారిని వెంటనే పిలిపించి అవగాహన కల్పించాలని డీఆర్డీఏ అధికారులకు అప్పగించారు. కోనాపురం, నర్సంపల్లి, వేపకుంటలో సచివాల యం కోసం స్థలాలు కావాలని పంచాయతీ రాజ్ అధికారులు కోరగా.. వెంటనే అందుకు సంబంధించిన స్థల సేకరణ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అలాగే మండలంలో ఎక్కడా భూ సమస్యలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి. వి. ప్రసాద్, ఎంపీడీవో అనిల్ కుమార్, టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య, ట్రాన్స్ కో ఏ ఈ కొండారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బాబా ఫక్రుద్దీన్, అగ్రికల్చర్ ఏవో మాధురీ, ఎంఈఓ 2 శ్రీదేవి,ఏపీఎం హేమలత, అధికారులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

మధ్యాంధ్ర ప్రదేశ్‌గా రాష్ట్రాన్ని మార్చిన కూటమి నేతలు

ఓట్లు, సీట్ల కోసమే కూటమి కలయిక - మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ విమర్శ

అనంతపురం సిటీ, అక్టోబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్రాన్ని కూటమి నేతలు అక్రమ మధ్యాంధ్ర ప్రదేశ్‌గా మార్చారని మాజీ ఎంపి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గోరంట్ల మాధవ్ విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో విద్య, వైద్యం, మద్యంతోపాటు అన్ని కల్తీగా మారాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో వెలుగు చూసిన అక్రమ మద్యంపై ఏర్పాటు చేసిన సిట్ వద్దని, సిబిఐ ముద్దని ప్రజలంతా కోరుకుం టున్నారన్నారు. సిబిఐ విచారణ జరిగితే అక్రమ నకిలీ మద్యం మూలాలన్నీ బయటికి వస్తాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేయడం లేదన్నారు. బిజెపికి ఓట్లు లేవు, జనసేనకు సీట్లు లేవు, టిడిపి కోట్లు ఆశిస్తోందన్నారు. అందుకోసమే ఓట్ల కోసం బిజెపి, సీట్ల కోసం జనసేన, కోట్ల కోసం టిడిపి కలిసి పని చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి ప్రధాన ఆదాయ మార్గం ఎక్సైజ్, ఆదాయాన్ని నకిలీ మద్యం ద్వారా కూటమి నేతలు మళ్లించుకుంటున్నారన్నారు. ప్రతి పల్లెల్లో బెల్టు షాపులు, ప్రతి వీధిలో మద్యం షాపులు ఏర్పాటు చేసి మూడు మద్యం బాటిళ్లలో ఒకటి అమ్ముకుంటూ కూటమి నేతలు దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. నకిలీ మద్యం కేసులో పోలీసులు అరెస్టు చేసిన వ్యక్తి ద్వారా జోగి రమేష్ పేరు చెప్పిస్తూ, పోలీసు అధికారులు విడుదల చేయడం దుర్మార్గమన్నారు. పోలీసులు మిమ్మ ల్ని వాడుకుని, తిరిగి మిమ్మల్ని జైలుకు పంపుతారని గుర్తించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం అయిం దని, పోలీపు అధికారులు నిజాయితీగా పని చేసి న్యాయం వైపు నిలబడాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో టిడిపి అవినీతిని కర్నూలు పర్యటనకు విచ్చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దృష్టికి బిజెపి, జనసేన నేతలు తీసుకెళ్లాలని ఆయన సూచిం చారు. అదే విధంగా ఎంపి మిథున్‌రెడ్డి ప్రతిష్ట దెబ్బ తినేలా వ్యవహరిస్తున్నారని, న్యాయం గా ఆయన వాటిని ఎదుర్కొంటాడని ఆయన స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న మాజీ ఎంపి గోరంట్ల మాధవ్

అపరిశుభ్రతపై అధికారులను హెచ్చరిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, అక్టోబర్ 15 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యకర్త మృతి చెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో కాలి నడకన వెళ్తూ గ్రామంలో నెలకొన్న అపరిశుభ్ర పరిస్థితులపై ఎంపిడిఓ భాస్కర్, పంచాయితీ కార్యర్శి తిప్పేస్వామిలను తీవ్రంగా హెచ్చరించారు. మరో 15 రోజులకి తాను మరలా నియోజకవర్గ కేంద్రంలో పర్యటిస్తానని, మరోసారి ఇటువంటి పరిస్థితి నెలకొంటే తీవ్ర చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు. ఎక్కడ చూసినా రోడ్లపై చెత్తా చెదారం, అపరిశుభ్రంగా నెలకొన్న పరిస ఇథతులపై ఆమె అధికారులను హెచ్చరించారు. మరోసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం అయితే సహించే ప్రసక్తి లేదని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు, ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ, టిడిసి సీనియర్ నాయకులు సి.వెంకటేష్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఘనంగా ఎపిజె అబ్దుల్ కలాం జయంతి

అనంతపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా తాడపత్రి పట్టణంలో పుట్లూరు రోడ్ టిటిడి కళ్యాణమండపం వద్ద దూదేకుల సేవా సంఘం కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే డాక్టర్, పద్మశ్రీ అవార్డు అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రెసిడెంట్ దూదేకుల కోటేగంటి హుస్సేన్ పీరా, సెక్రెటరీ వి హుస్సేన్ పీరా (తాళ్ల పొద్దుటూరు),, గౌరవ అధ్యక్షులు సంఘం ఫక్రుద్దీన్, గౌరవ అధ్యక్షులు సమాచార హక్కు జిల్లా ఉపాధ్యక్షులు కోటెగంటి నబి రసూల్, గౌరవ సలహాదారుడు కడియాల పెద్ద హాజీ, అబ్దుల్ రజాక్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అంతా నేను చూసుకుంటా..!!

- బాణసంచా దుకాణదారుల అధ్యక్షుడి వసూళ్ల పరంపర - ఈ ఏడాది కూడా రూ.8 లక్షలు వసూళ్లు చేసినట్లు సమాచారం

గుంతకల్లు, అక్టోబర్ 15 ప్రభాతవార్త

ప్రతి ఏడాది దీపావళికి ఇదే తంతు. పట్టణంలోని పలు శాఖల అధికారులకు మామూళ్లు ముట్ట జెప్పాలంటూ బాణసంచా దుకాణదారుల అధ్యక్షుడు ఈ ఏడాది కూడా వసూళ్ల పరంపర కొనసాగించినట్లు సమాచా రం. దుకాణాలు ఏర్పాటు చేసుకునే 14 షాపుల లైసెన్సుదారుల నుండి దాదాపు 8 లక్షలు వసూళ్లు చేసినట్లు వినికిడి. అగ్నిమాపక అధికారులు, తూనీకలు కొలతలు, రెవిన్యూ, పోలీసులు, సేల్స్‌టాక్స్ తదితర అధికారులకు మామూళ్లు ఇవ్వాల్సి ఉంటుందని నమ్మబలికి డబ్బులు వసూళ్లు చేసిన ట్లు తెలుస్తోంది.

దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలంటే రైల్వే గ్రౌండ్‌కు అద్దె చెల్లించే నిమిత్తం 2.50 లక్షలు, జనరేటర్‌కు 70 వేలు, తడకలకు 50 వేలు, లైసెన్స్ పొందడానికి ఒక్కొక్కరు 500 కట్టాల్సి వస్తుంది. మొత్తం కలిపినా దాదాపు 4 లక్షలు ఖర్చు అవుతుంది. మిగతా సొమ్ము అధ్యక్షుడు జేబులో వేసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా షాపులను లాటరీ పద్ధతిలో కేటాయిస్తారు. అయితే ఇతనికి మాత్రం లాటరీతో సంబంధం లేకుండా ఒకటో నెంబర్ షాపు ఖచ్చితంగా కేటాయించాల్సిందే. ఈ తంతు కొన్నేళ్లుగా జరుగుతున్నా ప్రశ్నించేవారు లేకపోవడంతో ఆయన ఆడిందే ఆట పాటిందే పాటగా వ్యవహారం నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా పలు శాఖల అధికారుల పేర్లు చెప్పి వసూళ్లకు పాల్పడుతున్న అధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

దైర్యంగా ఉండండి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, అక్టోబర్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మంగళవారం టీడీపీ కార్యకర్త బెస్త క్రిష్ణమూర్తి గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న శిం గనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ బుధవారం బెస్త క్రిష్ణమూర్తి ఇంటికి వెళ్లి ఆయన భార్య, బిడ్డలను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని టిడిపి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనం తరం బుధవారం అనారోగ్యంతో శింగనమల గ్రామానికి చెందిన టిడిపి కార్య కర్త గార్లదిన్నె నారాయణస్వామి భార్య గార్లదిన్నె నాగరత్నమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందింది. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నారాయణస్వామి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా ఆమె చికిత్సకు అయిన వివరాలను అందిం చాలని, సీఎం రిలీఫ్ ఫండ్ కింద గార్లదిన్నె నారాయణస్వామి కుటుంబాన్ని ఆదుకుంటామని ఆమె వారికి భరోసా కల్పిం చారు. తెలు గుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చినా